క్లుప్తంగా

స్తంభాలకు మరమ్మతులు



స్తంభాలను సరి చేస్తున్న సిబ్బంది

సాక్షి స్పందన

నర్సాపూర్(జి): మండలంలోని అంజనితండా గ్రామంలో రాథోడ్ శ్రీనివాస్ చేనులో విద్యుత్ స్తంభాలు వంగి ప్రమాదకరంగా మారడంతో స్తంభాలను సరిచేయరూ శీర్షికన ఈనెల9న సాక్షిలో కథనం ప్రచురితమైంది. స్పందించిన విద్యుత్ ఏఈ శ్రీనివాస్, లైన్ ఇన్‌స్పెక్టర్ గిరీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సిబ్బంది వంగిన స్తంభాలను సరి చేసి మరమ్మతులు చేపట్టారు.

నిజాయతీ చాటిన ఉపాధ్యాయుడు

భైంసాటౌన్: భైంసాకు చెందిన పి.మహేశ్ తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకోగా.. పట్టణానికే చెందిన ప్రైవేట్ ఉపాధ్యాయుడు రాజ్‌కిరణ్‌కు దొరికింది. సెల్‌ఫోన్ దొరికిన విషయం శనివారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఎండీ గౌసుద్దీన్‌కు అప్పగించారు. ఆయన మహేశ్‌కు సమాచారమందించి ఫోన్‌ను అప్పగించారు. దీంతో నిజాయతీ చాటుకున్న రాజ్‌కిరణ్‌ను ఎస్సై అభినందించారు.

ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి



రాజూరలో కేంద్రం పరిశీలిస్తున్న ఎంపీడీవో

లోకేశ్వరం: పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో సోలమాన్ రాజ్ అన్నారు. శనివారం మండలంలోని మన్మద్, రాజూర గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి మాట్లాడా రు. కేంద్రంలో విద్యుత్, తాగునీటితోపాటు మరుగుదొడ్డి సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. దివ్యాంగులు, వృద్ధులు వీల్‌చైర్‌లో వెళ్లేలా ర్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు మహేశ్, మాలతి, ఎఫ్‌ఏలు భోజన్న, ప్రసాద్ ఉన్నారు.

వైభవంగా పల్లకిసేవ



పల్లకిసేవలో పాల్గొన్న భక్తులు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని పురాతన శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవరకోట దేవస్థానం ఆలయంలో శనివారం స్వామివారి పల్లకిసేవ వైభవంగా నిర్వహించారు. పల్లకి ఊరేగింపులో భక్తులు పాల్గొని పూజలు చే శారు. గోవిందుడి నామస్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. ఆలయ చైర్మన్ ఆమెడ శ్రీధర్, ధర్మకర్తలు, భక్తులు ఉన్నారు.

బోరుకు మరమ్మతులు



పనులు ప్రారంభిస్తున్న నాయకులు

ఖానాపూర్: పట్టణంలోని ఎనిమిదో వార్డు పరిధి విద్యానగర్ కాలనీలో శనివారం బోరు మోటారుకు మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం మరమ్మతులు చేయించారు. బోరు పనిచేయడం లేదని స్థానిక కౌన్సిలర్ ఖలీల్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లడంతో మరమ్మతు చేయించారు. కాలనీవాసులు షౌకత్‌పాషా, మహేందర్, చరణ్, రోహిదాస్ తదితరులు ఉన్నారు.

వర్షం.. రైతులకు కష్టం



పంట కుప్పలపై కప్పి ఉంచిన టార్పాలిన్లు

కుంటాల: మండలంలోని కల్లూర్, అందాకూర్, పెంచికల్‌పాడ్, కుంటాల, ఓలా తదితర గ్రామాల్లో ఈదురుగాలులతో కూడిన తేలికపాటి వర్షం కురిసింది. కల్లాల్లో ఉన్న జొన్న, వరిధాన్యం, మొక్కజొన్న పంటలు తడవకుండా రైతులు టార్పాలిన్లు కప్పి ఉంచారు.

పాము కలకలం

ముధోల్: మండల కేంద్రంలోని కంటి ఆసుపత్రి సమీపాన శనివారం ఉదయం ఓ నాగుపాము కాలనీవాసులను హడలెత్తించింది. ఓ ఇంటి వద్ద 10 ఫీట్ల నాగుపాము బుసలు కొడుతూ భయపెట్టింది. వితోలికి చెందిన శ్యాంను రప్పించి పామును చంపివేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

అలంకారంగానే చలివేంద్రాలు



ఆర్డీఓ కార్యాలయం ఎదుట..



శివాజీచౌక్‌లో..



శివాజీచౌక్‌లో కుండల దుస్థితి

జిల్లా కేంద్రంలోని శివాజీచౌక్‌లో, ఆర్డీవో కార్యాలయం ఎదుట, శాంతినగర్ ఎక్స్‌రోడ్డు సమీపంలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలు అలంకారప్రాయంగా మారుతున్నాయి. కొన్నిచోట్ల రంజన్లలో నీరు అపరిశుభ్రంగా ఉండగా.. మరికొన్ని చోట్ల అసలు తాగునీటినే ఏర్పాటు చేయలేదు. ఎండలు తట్టుకోలేక నీటి కోసం చలివేంద్రాల వద్దకు వచ్చే ప్రజలకు నిరాశే మిగులుతోంది. - సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

'చిరు' ప్రయత్నం





జిల్లా కేంద్రానికి చెందిన ఇద్దరు చిన్నారులు ఓటు హక్కు వినియోగంపై వినూత్నరీతిలో చేపట్టిన ప్రచారం ఆలోచింపజేసింది. పట్టణంలోని శాస్త్రినగర్ కాలనీకి చెందిన చిన్నారులు వంజరి శాన్విక, త్రిలోచన్ మార్కెట్ ప్రాంతంలో కూరగాయల విక్రేతలు, కొనుగోలుదారుల వద్దకు వెళ్లి ఈనెల 13న జరిగే లోక్‌సభ ఎన్నికల్లో తప్పనిసరిగా ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటు ప్రాధాన్యతను తెలియజేశారు. డబ్బు, మద్యానికి, ఇతర తాయిలాలకు లొంగకుండా స్వేచ్ఛగా, నిజాయతీగా ఓటు వేయాలని విన్నవించారు. - నిర్మల్‌ఖిల్లా

బీజేపీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలి

• ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్

భైంసారూరల్: ఆదిలాబాద్ ఎంపీగా బీజేపీ అభ్యర్థి గోడం నగేశ్ విజయానికి కృషి చేయాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావుపటేల్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని కామోల్ గ్రామంలో ఆ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ అబ్దుల్ రజాక్, నర్సారెడ్డి, సోలంకి భీంరావు, శ్రీనివాస్, రాము, భూమేశ్ తదితరులు ఉన్నారు.

వికసిత్ భారత్ కోసం బీజేపీని గెలిపించాలి

భైంసాటౌన్: కమలం గుర్తుకు ఓటేసి బీజేపీని గెలిపించాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావుపటేల్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎస్‌ఎస్ కాటన్ నుంచి ఆటోనగర్ మీదుగా, కపడా మార్కెట్, ఖాజీగల్లీ, భట్టిగల్లీ, పురాణబజార్, కిసాన్‌గల్లీ మీదుగా సాగిన బైక్ ర్యాలీలో ఎమ్మెల్యే బీజేపీ జెండా పట్టుకొని ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. ఈనెల 13న లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి గోడం నగేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణ్‌రెడ్డి, బి.గంగాధర్, గాలి రవి, తోట విజయ్, గౌతం పింగ్లే, బాలాజీ సూత్రావే, తూమోల్ల దత్తాత్రి, బాధ్యులు, పదాధికారులు, నాయకులు పాల్గొన్నారు.

తానూరు: మండలంలోని భోసి గ్రామంలో బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. బీజేపీ మండలాధ్యక్షుడు చిన్నారెడ్డి, సోమ్‌నాథ్, లక్ష్మణ్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుంటాల: కమలం గుర్తుకు ఓటేసి మూడోసారి ప్రధానమంత్రిగా మోదీని గెలిపించాలని ఆ పార్టీ నాయకులు మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ అప్క గజ్జారాం యాదవ్, మాజీ ఎంపీపీ అరుణ రమణారావు, మండల కన్వీనర్ గుద్దేటి నర్సయ్య, గజ్జారాం, బాజీరావు తదితరులు ఉన్నారు.



భైంసాలో బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే రామారావుపటేల్, బీజేపీ నాయకులు

కుభీర్: నగేశ్‌ను ఎంపీగా గెలిపించాలని మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంతోష్, సురేశ్, లింగం ఉన్నారు.

కడెం: ఆదిలాబాద్ ఎంపీగా బీజేపీ అభ్యర్థి నగేశ్‌ను గెలిపించాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు అయ్యన్నగారి భూమన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మె రాజు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని కొండుకూర్ గ్రామంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పోలింగ్ ఏజెంట్ల నియామకం, ఎన్నికలరోజు అనుసరించాల్సిన వ్యూహాలపై కడెం, దస్తురాబాద్ మండలాల నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జి అంకం మహేందర్, రితీశ్ రాథోడ్, కడెం, దస్తురాబాద్ మండలాధ్యక్షులు కాశవేని శ్రీనివాస్, లక్ష్మణ్, రమణారెడ్డి, రవీందర్‌రెడ్డి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సోన్: మండలంలోని కడ్తాల్, గంజాల్ గ్రామాల్లో బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పనులు చేస్తున్న ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కమలం గుర్తుకు ఓటేసి నగేశ్‌ను గెలిపించాలని కోరారు. అనంతరం ఇటీవల వివిధ కారణాలతో పలువురు మృతి చెందగా.. బాధిత కుటుంబాలను పరామర్శించారు. సత్యనారాయణగౌడ్, రావుల రాంనాథ్, నల్ల ఇంద్రకరణ్‌రెడ్డి, నవీన్, గంగన్న, అశోక్, నరేశ్, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.



కుభీర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు



సోన్: కడ్తాల్‌లో ప్రచారం చేస్తున్న బీజేపీ నేతలు

లక్ష్మణచాంద: దేశ ప్రజలు మళ్లీ నరేంద్ర మోదీ నాయకత్వం కోరుకుంటున్నారని బీజేపీ నాయకులు రావుల రాంనాథ్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని పీచర, చామన్‌పెల్లి గ్రామాల్లో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. వారి వెంట అడ్వాల రమేశ్, అయిండ్ల భూపాల్‌రెడ్డి, నూతల భూపతిరెడ్డి, ముత్యంరెడ్డి, చంద్రమోహన్, ముత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించండి'



తానూరు: మొగ్లిలో ప్రచారం చేస్తున్న నేతలు



కుభీర్: శివునిలో ప్రచారం చేస్తున్న నాయకులు

ముధోల్: మండలంలోని అష్ట, బ్రహ్మణ్‌గావ్, గన్నోరా, వితోలి తదితర గ్రామాల్లో శనివారం బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి సక్కును ఎంపీగా గెలిపించాలని కోరారు. మాజీ జెడ్పీటీసీ లోలం శ్యాంసుందర్, ముధోల్ ఎంపీటీసీ గంగాధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

తానూరు: మండలంలోని మొగ్లి గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆదిలాబాద్ ఎంపీగా అభ్యర్థి సక్కును గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో విష్ణువర్ధన్‌రెడ్డి, లక్ష్మణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుంటాల: బీఆర్‌ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేయాలని ఆ పార్టీ తాలూకా సమన్వయ కమిటీ సభ్యురాలు పి.రమాదేవి అన్నారు. శనివారం మండలంలోని అందాకూర్‌లో స్థానిక నాయకులతో కలిసి ఉపాధి కూలీల వద్దకు వద్దకు వెళ్లి ఆత్రం సక్కును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ పడకండి దత్తాద్రి, సోషల్ మీడియా జిల్లా ఇన్‌చార్జి పెంటవార్ దశరథ్, దాసరి కిషన్, బోగ లక్ష్మణ్, సంతోష్ పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): ఆత్రం సక్కును గెలిపించాలని శనివారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో కటకం దత్తాత్రి, రైస్‌ఖాన్, గడ్డం రాములు, అజయ్, జావిద్ పాల్గొన్నారు.

కుభీర్: మండలంలోని శివుని, చాతా గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా బీఆర్‌ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి సక్కును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు నాయకులు విఠల్, రమేశ్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

'కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి'

ఖానాపూర్: ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య అన్నారు. శనివారం మండలంలోని పాతఎల్లాపూర్, సత్తనపల్లి, తర్లపాడ్, బీర్నంది, రంగపేట్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా విభజించి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసిందన్నారు. దేశసంపదను అదానీ, అంబానీలకు కట్టబెట్టారని విమర్శించారు. కార్యక్రమంలో జక్కుల రాజన్న, కుంచపు ఎల్లయ్య, నాయకులు ఉన్నారు.



సత్తనపల్లిలో ప్రచారం చేస్తున్న నందిరామయ్య

'బీఎస్పీతోనే బహుజనుల అభివృద్ధి'

ముధోల్: బహుజనుల అభివృద్ధి బీఎస్పీతోనే సాధ్యమని ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి మెస్రం జంగు అన్నారు. శనివారం మండల కేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లను మభ్యపెట్టేందుకు ఆయా రాజకీయ పార్టీలు బూటకపు హామీలిస్తున్నాయని ఎద్దేవా చేశారు. నేడు పోటీ చేసే బీజేపీ, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ గతంలో అధికారంలో ఉన్నప్పటికీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని గుర్తు చేశారు. ఏనుగు గుర్తుకు ఓటు వేసి తనను ఎంపీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఎస్పీ పార్లమెంట్ ఇన్‌చార్జి అడ్వకేట్ జగన్మోహన్, మహిళా కన్వీనర్ లక్ష్మీ, ముధోల్ మండల కన్వీనర్ సునీల్, కుభీర్ మండల కన్వీనర్ పవన్, రాజు, రాహుల్, కీర్తి రత్న, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఏనుగు గుర్తుకు ఓటేయాలని ప్రచారం చేస్తున్న బీఎస్పీ అభ్యర్థి జంగు, నాయకులు

'దీక్షాపరుల అరెస్టు సరికాదు'

ముధోల్: భైంసాలో ఈనెల 9న కేటీఆర్ రోడ్‌షోలో నిరసన తెలిపిన హనుమాన్ దీక్షాపరులను అరెస్టు చేయడం సరికాదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్‌రావుపాటిల్ అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కేటీఆర్ వివాదాస్పద వ్యాఖ్యలు మానుకోవాలని.. హిందూ మనోభావాలను కించపరిస్తే ఊరుకునేది లేదని తేల్చిచెప్పారు. దీక్షాపరులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

తానూరు: భైంసాలో జరిగిన కేటీఆర్ రోడ్‌షోలో నిరసన తెలిపిన హనుమాన్ దీక్షాపరులను విడుదల చేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు వై.చిన్నారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్ ఎప్పుడు భైంసాకు రాలేదని పేర్కొన్నారు. దీక్షాపరుల అరెస్టును ఖండిస్తున్నామని.. వారిపై కేసులు ఎత్తివేసి విడుదల చేయాలని కోరారు. శివాజీ పటేల్, లక్ష్మణ్‌రెడ్డి, సోమ్‌నాథ్, మారుతి, దేవిదాస్ ఉన్నారు.



మాట్లాడుతున్న మోహన్‌రావు

నిర్మల్‌టౌన్: భైంసాలో నిరసన తెలిపిన హనుమాన్ దీక్షాపరుల అరెస్టు సరికాదని నిర్మల్ హనుమాన్ సేవా సామితి స్వాములు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో మాట్లాడారు. 23 మంది స్వాములను విడుదల చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేస్తామని హెచ్చరించారు. అఖిల భారత హనుమాన్ దీక్ష సేవా సమితి ప్రచార కార్యదర్శి కత్రోజు అశోక్, స్వాములు కోటగిరి గోపి, పాతర్ల గణేశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అందరి అభివృద్ధి

• మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

మామడ: కాంగ్రెస్ పార్టీతోనే అందరి అభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. శనివారం మామడలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ మతం పేరిట విభజిస్తే.. కాంగ్రెస్ పార్టీ భారత్ జోడోయాత్రతో ప్రజల ఐక్యతను చాటిందన్నారు. ఎంపీ అభ్యర్థి సుగుణ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హన్మాగౌడ్, ధర్మాజీగారి రాజేందర్, నర్సాగౌడ్, సత్యనారాయణ, రాంచందర్, భాస్కర్, నరహరి, గంగారెడ్డి, వినోద్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్షుడి ప్రచారం..

మామడ: కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అంది అభివృద్ధి సాధ్యమని డిసిసి అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు అన్నారు. శనివారం మండలంలోని పొన్కల్‌లో ప్రచారం నిర్వహించారు. భూమేశ్వర్, గంగారెడ్డి, లింగన్న, లింగారెడ్డి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

తానూరు: ఆదిలాబాద్ ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని శనివారం మండల కేంద్రంలో ఆ పార్టీ కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ అమలు చేసే సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పుండలిక్, మాధవ్‌రావ్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: కాంగ్రెస్ అభ్యర్థి సుగుణను గెలిపించాలని మండలంలోని ఆయా గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ అశోక్, డీసీసీబీ డైరెక్టర్ తూర్పాటి వెంకటేశ్, భోజారాం పటేల్, కొత్తపల్లి బుచ్చన్న, అశోక్‌రెడ్డి, జుట్టు లక్ష్మణ్, ఖదీర్, యూనిస్ తదితరులు పాల్గొన్నారు.



మామడలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఐకేరెడ్డి

ముధోల్: ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని శనివారం టీజేఎస్ ముధోల్ నియోజకవర్గ ఇన్‌చార్జి సర్దార్ వినోద్‌కుమార్ ప్రచారం నిర్వహించారు. బాసర మండలంలోని సాలాపూర్, సూరెల్లి గ్రామాల్లో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పథకాలను వివరించారు.

సోన్: ఆదివాసీ ఆడబిడ్డ సుగుణను ఎంపీగా గెలిపించాలని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మధుకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కూచన్‌పెల్లిలో ఉపాధి పనులు జరుగుతున్న కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మోహినొద్దీన్, సుంకరి రాజేశ్వర్, ఈలసరం లింగన్న, పొట్టి శేఖర్, అమృత్ రాజ్, నర్సారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సారంగపూర్: మండలంలోని జామ్ తదితర గ్రామాల్లో జెడ్పీటీసీ రాజేశ్వర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జామ్‌లో మైనార్టీ యువకులు కాంగ్రెస్‌లో చేరారు. బొల్లోజి నర్సయ్య, రాజేశ్వర్, నారాయణరెడ్డి, సలీం, జగదీశ్వర్, లస్మన్న తదితరులు ఉన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని మల్లాపూర్‌లో కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పనులు చేస్తున్న ఉపాధి కూలీల వద్దకు వెళ్లి చేతి గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈటెల శ్రీనివాస్, కేశం రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



సోన్: కూచన్‌పెల్లిలో ప్రచారంలో నాయకులు



లోకేశ్వరం: పుస్పూర్‌లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నారాయణ్‌రావ్ పటేల్

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

లక్ష్మణచాంద మండలంలోని తిర్పెల్లికి చెందిన సుభాశ్‌తోపాటు 20 మంది బీఆర్‌ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు రాజేశ్వర్, ఈటెల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

లోకేశ్వరం: అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని కాంగ్రెస్ ముధోల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే నారాయణ్‌రావు పటేల్ అన్నారు. శనివారం మండలంలోని పుస్పూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆత్ర సుగుణను గెలిపించాలని కోరారు. పార్టీ మండల కన్వీనర్ సుదర్శన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నారాయణ్‌రెడ్డి, నాయకులు నర్సారెడ్డి, ఓంప్రకాశ్ లడ్డా, సుధాకర్‌రెడ్డి, ముత్తన్న ఉన్నారు.

నిర్భయంగా ఓటు వేయాలి


భైంసాటౌన్: ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని భైంసా ఏఎస్పీ కాంతిలాల్‌పాటిల్ తెలిపారు. శనివారం పట్టణంలో ప్రత్యేక పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా బందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై నిఘా ఉంచినట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏఎస్పీ హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐ డి.రాజారెడ్డి, పలువురు ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



భైంసాలో కవాతు నిర్వహిస్తున్న బలగాలు

నిర్మల్‌లో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

నిర్మల్‌టౌన్: పట్టణంలో కేంద్ర బలగాలతో శనివారం సాయంత్రం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. స్థానిక బుధవార్ పేట్ మున్నూరుకాపు సంఘం భవనం నుంచి పాత బస్టాండ్, చింతకుంట వాడ, పోస్ట్ ఆఫీస్, గాంధీ చౌక్ మీదుగా కొనసాగింది.



సారంగపూర్‌లో..

సారంగపూర్‌లో..

సారంగపూర్: ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా, భయపడకుండా ధైర్యంగా ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై చంద్రమోహన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో 60మంది పోలీసు సిబ్బందితో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలు ఒత్తిడికి తలొగ్గకుండా తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసుకోవచ్చన్నారు. ఇబ్బంది కలిగితే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. స్థానిక పోలీసులు, ప్రత్యేక బలగాలు పాల్గొన్నారు.

మామడ: ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు, బలగాలు కవాతు నిర్వహించాయి. అర్హులు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.